నవతెలంగాణ
శుక్రవారం 18 సెప్టెంబర్ 2026

గణేష్ ఉత్సవాలపై పోలీసుల ప్రత్యేక నజర్

20వేల మంది పోలీసులతో భారీబందోబస్తు

పలు ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసేందుకు నగర పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ముఖ్యంగా నిమజ్జనం రోజున నగరవ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ చోటుచేసుకోకుండా దాదాపు 20 వేల మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. నగరమంతటా విస్తరించి ఉన్న సీసీటీవీ కెమెరాల ద్వారా పరిస్థితిని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి నిరంతరం పర్యవేక్షిస్తారు. ఇప్పటికే గోషామహల్, బేగం బజార్ పోలీస్ స్టేషన్ల పరిధితోపాటు పాతబస్తీ ఇతర ప్రాంతాల్లో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. గణేష్ విగ్రహాల నిమజ్జన ఊరేగింపుల నేపథ్యంలో శాంతిభద్రతలు, మత సామరస్యం, ప్రజా రక్షణను కాపాడటంతో పాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ లక్ష్యంగా పోలీస్ ఉన్నతాధికారులు అన్ని చర్యలూ తీసుకున్నారు. రద్దీగా ఉండే ప్రాంతాలు, సున్నితమైన ప్రాంతాలతోపాటు ఊరేగింపు మార్గాల్లో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశారు. గణేష్ విగ్రహాల ఊరేగింపు మార్గంలో క్విక్ రెస్పాన్స్ టీమ్‌లు, డాగ్ స్క్వాడ్‌లు, యాంటీ-చైన్ స్నాచింగ్ బృందాలు, సివిల్, ఆర్ఏఎఫ్, ట్రాఫిక్, స్పెషల్ బ్రాంచ్‌తోపాటు వివిధ బలగాలను, షీ బృందాలను అప్రమత్తం చేశారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ యంత్రాంగం సంపూర్ణంగా సిద్ధంగా ఉందనే సందేశాన్ని క్షేత్రస్థాయిలో తీసుకెళ్లారు.

నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి

వినాయక నిమజ్జన శోభాయాత్ర వేళ నగరంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా ఉండేందుకు పోలీస్, జీహెచ్ఎంసీ, హైడ్రా, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారుల బృందం సంయుక్తంగా క్షేత్రస్థాయిలో రూట్ ఇన్‌స్పెక్షన్ చేసిన విషయం తెలిసిందే. శోభాయాత్ర సాగే ప్రధాన రహదారులు, చేపట్టిన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించింది. వినాయక మండపాల నిర్వాహకులు, ఊరేగింపు భాగస్వాములు పోలీస్ శాఖ జారీ చేసిన నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని అధికారాలు సూచించారు. కేటాయించిన మార్గాలు, సమయాలను పాటిస్తూ ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా, మత సామరస్యానికి భంగం వాటిల్లకుండా సహకరించాలని మండపాల నిర్వాహకులతోపాటు నగరవాసులను పోలీసులు కోరారు.

వదంతులు నమ్మొద్దు : సీపీ

ప్రజలందరూ గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని, పోలీస్ యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలని నగర సీపీ సజ్జనార్ కోరారు.

దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిన హైదరాబాద్ శోభాయాత్రను విజయవంతం చేసేందుకు నగర ప్రజలు, ఉత్సవ నిర్వాహకులు పోలీసు శాఖకు సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు సమాచారాలు, వదంతులు, రెచ్చగొట్టే విషయాలను నమ్మొద్దని కోరారు. ముఖ్యంగా వదంతులను షేర్ చేయొద్దన్నారు. అధికారిక సమాచారాన్ని మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలని కోరారు. ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు లేదా శాంతిభద్రతల సమస్యలు ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. ప్రతి జోన్ అధికారులు తమ పరిధిలోని విగ్రహాలను సకాలంలో నిమజ్జనానికి బయలుదేరే విధంగా చూడాలని సీపీ ఆదేశాలు జారీ చేశారు.

జేఎల్‌ల ఇంక్రిమెంట్లు, ప్రొబేషన్ ఖరారు చేయాలి

- కోర్టు తీర్పు ప్రకారం తక్షణమే ప్రొసీడింగ్స్ ఇవ్వాలి
- ఇంటర్ విద్యా కమిషనర్‌కు టీజీజేఎల్ఏ-475 నేతల వినతి

నవతెలంగాణ- సిటీబ్యూరో

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 2023 బ్యాచ్‌కు చెందిన జూనియర్ లెక్చరర్ల(జేఎల్) ఇంక్రిమెంట్లు, ప్రొబేషన్ డిక్లరేషన్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ (టీజీజేఎల్ఏ-475) డిమాండ్ చేసింది. గురువారం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీజీవో) రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ ఎంప్లాయీస్ జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర ప్రతినిధి బృందం హైదరాబాద్‌లో ఇంటర్ విద్యా కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 2023 బ్యాచ్ అధ్యాపకుల సమస్యలపై ఇటీవల వెలువడిన న్యాయస్థానం తీర్పును పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం వెంటనే మార్గదర్శకాలు (ప్రొసీడింగ్స్) జారీ చేయాలని కోరారు. ఇంక్రిమెంట్లు మంజూరు చేయడంతో పాటు ప్రొబేషన్ పీరియడ్‌ను వేగంగా డిక్లేర్ చేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకుల ఇతర పెండింగ్ సమస్యలనూ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశాలపై కమిషనర్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. కమిషనర్‌ను కలిసిన వారిలో టీజీజేఎల్ఏ-475 రాష్ట్ర అధ్యక్షులు వస్కుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కుప్పిశెట్టి సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.పి. శోభన్ బాబు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు హరి గోపాల్, ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు కిరణ్ తదితరులు ఉన్నారు.

'ఆపరేషన్ పోలో'తోనే హైదరాబాద్ దేశంలో విలీనమైంది

- తెలంగాణ విమోచన దినోత్సవంలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

'హైదరాబాద్ రాజ్యం భారతదేశంలో విలీనమైంది. ఆపరేషన్ పోలో చర్యతో ఈ అద్భుతం ఆవిష్కృతమైంది' అని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. గురువారం కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ మైదానంలో కేంద్రమంత్రి జి కిషన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో రాధాకృష్ణన్ మాట్లాడారు. హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. 78 ఏండ్ల కింద 1948 సెప్టెంబర్ 17న భారతదేశంలో చారిత్రాత్మకమైన ఘట్టం జరిగిందన్నారు. హైదరాబాద్ విమోచనం కోసం పోరాడిన ఎంతోమంది వీరులను స్మరించుకునేందుకు, వారి వీరగాథలు భవిష్యత్తు తరాలకు అందించాలన్నారు. 1947 ఆగస్టు 15న భారతదేశానికి బ్రిటిషర్ల నుంచి స్వాతంత్ర్యం వచ్చిందని, అనేక సంస్థానాల విషయంలో సందిగ్ధత కొనసాగిందని తెలిపారు. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చొరవతో ఆ సంస్థానాలన్నీ భారతదేశంలో విలీనమయ్యాయన్నారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారత్ లో విలీనం చేసేందుకు నిజాం రాజు నిరాకరించడంతో 'ఆపరేషన్ పోలో' చర్య జరిపారని తెలిపారు. అనంతరం నిజాం సైన్యం లొంగిపోవడంతో హైదరాబాద్ సంస్థానాన్ని 1948 సెప్టెంబర్ 17న విలీనం చేశారని ఆయన గుర్తు చేశారు.

తెలంగాణకు విముక్తి లభించింది : రాంచందర్‌రావు

ఆగస్టు 15న దేశానికి బ్రిటీష్ పాలన నుంచి విముక్తి లభిస్తే.. సెప్టెంబర్ 17న నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిందని బీజేపీ అధ్యక్షులు ఎన్ రాంచందర్‌రావు తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం లో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు.ప్రధాని మోడీకి తెలంగాణ బీజేపీ తరపున, రాష్ట్ర ప్రజల తరపున ఆయన హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ICICI Bank

బ్రాంచి ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మన్‌హల్లి, హొసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు-560068.

క్రింది సంతకందారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, డిమాండ్ నోటీసులు జారీచేసి, దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలును, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

ఆ విధంగా మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు దిగువ పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని **లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు.** ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్‌కు చెల్లించుటకులోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా నంబరు	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయ స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులోని మొత్తాలు (రూ)	బ్రాంచి పేరు
1.	కొత్తకోట వి హర్షిణి / LBNDA00007182826/ TBNDA00007178865	(రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లు కవరైన) బుద్వేల్ గ్రామం, జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్దగల (గ్రౌండ్ ఫ్లోర్ 1066చ.అ.ల ఆర్‌సిసి నిర్మిత ఏరియాతో) 150.0చ.గ.లు లేదా 125.4చ.మీ.లకు సమానమైన విస్తీర్ణంతో సర్వే నం. 200(పి) & 201(పి) లో ప్లాట్ నం.8 పై ఇంటి మున్సిపల్ నం.1-1-213 / సి (పిటిన్ 1060100376) మొత్తం భాగం. మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.5 పై ఇల్లు, దక్షిణం: 25' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నం.7 పై ఇల్లు, పడమర: ప్లాట్ నం.9 పై ఇల్లు / లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 15.09.2026.	21/04/2026 Rs. 56,09,582.00/-	నల్లగొండ

పై పేర్కొనబడిన రుణగ్రహీతలు/ హామీదారులును బకాయి పడిన మొత్తాలను 30 రోజుల్లోగా, తిరిగి చెల్లించవలసిందిగా ఇందుమూలంగా కోరబడుచున్నది, లేని పిమ్మట తాకట్టుపెట్టబడిన ఆస్తులను సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8&9 క్రింది నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 30 రోజులు ముగిసిన వెంటనే విక్రయించబడుతాయి.

తేది: సెప్టెంబర్ 18, 2026
ప్రదేశం: రంగారెడ్డి.

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున.

రికవరీ ఆఫీసర్ వారి కార్యాలయం, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-1, హైదరాబాద్

3వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్-500001.

ఫారం నెం.13
విక్రయ ప్రకటన

(ది రికవరీ ఆఫ్ డెట్స్ డ్యూ టూ బ్యాంక్స్ అండ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్, 1993తో చదవగల ఆదాయ పన్ను చట్టం, 1961లోని రెండవ షెడ్యూలు యొక్క రూల్ 38, 52(2) ప్రకారం)

R.P.No.152/2019 IN O.A.No.83/2013

వీరి మధ్య:
మెసర్స్ ఇంటర్నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
ఏ-508, 5వ అంతస్తు, 215 ఆట్రియం, కనక్కియా స్పేసెస్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబయి-400093
....సర్టిఫికేట్ హోల్డర్

మరియు

శ్రీ వి. శేషుకుమార్ మరియు మరొకరు
.....సర్టిఫికేట్ డేటార్

1) గౌరవ ప్రిసైడింగ్ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-1, హైదరాబాద్ వారు ది రికవరీ ఆఫ్ డెట్స్ డ్యూ టూ బ్యాంక్స్ అండ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్, 1993లోని సెక్షన్ 19(22) ప్రకారం మెసర్స్ ఇంటర్నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్: ఏ-508, 5వ అంతస్తు, 215 ఏట్రియం, కనక్కియా స్పేసెస్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబయి-400093 మరియు శ్రీ వి.శేషుకుమార్ మరియు మరొకరి మధ్య జరిగిన వ్యవహారానికి సంబంధించి R.P.No.152/2019 IN O.A.No.83/2013 ఆధారంగా రికవరీ సర్టిఫికేట్‌ను జారీచేసి, దాని అమలు నిమిత్తం దిగువ సంతకందారు అధికారికి పంపబడినది.
2) ఆదాయపు పన్ను చట్టం, 1961లోని రెండవ మరియు మూడవ షెడ్యూళ్ల కింద జారీచేయబడిన రికవరీ సర్టిఫికేట్‌లో పేర్కొన్న వడ్డీ, ఖర్చులు మొదలైన వాటితో కలిపి రూ.1,83,07,796/- (రూపాయలు ఒకకోటి ఎనభై మూడు లక్షల ఏడు వేల ఏడు వందల తొంభై ఆరు మాత్రమే) మొత్తాన్ని రికవరీ చేయడానికి, కింది సర్టిఫికేట్ డేటార్స్ నుండి R.P.No.152/2019 IN O.A.No.83/2013 రికవరీ ప్రక్రియను దిగువ సంతకందారు ప్రారంభించినందున:
   1) శ్రీ వి. శేషుకుమార్,
   తండ్రి: వి.నాగేశ్వరరావు, ఇ.నెం.6-3-1219/41, స్ట్రీట్ నెం.5, ఉమా నగర్, బేగంపేట, హైదరాబాద్.
   .....సర్టిఫికేట్ డేటార్ నెం.1
   2) శ్రీమతి ఎం. జయలీల,
   భర్త: శ్రీ వి.శేషుకుమార్, ఇ.నెం.6-3-1219/41, స్ట్రీట్ నెం.5, ఉమానగర్, బేగంపేట, హైదరాబాద్.
   .....సర్టిఫికేట్ డేటార్ నెం.2
3) మరియు రికవరీ సర్టిఫికేట్ అమలులో భాగంగా, దీనికి జతచేయబడిన షెడ్యూల్‌లో పేర్కొన్న తాకట్టు పెట్టబడిన లేదా జప్తుచేయబడిన ఆస్తులను విక్రయించాలని దిగువ సంతకందారు అధికారి ఆదేశించారు.
4) మరియు 18.11.2026 (అమ్మకానికి నిర్ణయించిన తేదీ) నాటికి, అసలు దరఖాస్తుదాఖలు చేసినప్పటి నుండి వడ్డీ మరియు ఖర్చులతో సహా రూ.1,83,07,796/- (రూపాయలు ఒకకోటి ఎనభై మూడు లక్షల ఏడు వేల ఏడు వందల తొంభై ఆరు మాత్రమే) చెల్లించవలసి ఉంది.
5) దీని ద్వారా తెలియజేయడమేమిటంటే, అమ్మకాన్ని వాయిదా వేస్తూ ఎటువంటి ఆదేశాలు లేనట్లయితే, సదరు ఆస్తిని దిగువ సంతకందారు అధికారి ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా విక్రయిస్తారు. ఈ వేలం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్: https://bankauctions.in ద్వారా **18.11.2026న ఉ.11:00 నుండి 11:30 గంటల** మధ్య జరుగుతుంది. దీనికి ఆటో పొడగింపుల షరతు వర్తిస్తుంది, అంటే వేలం ముగిసే సమయానికి ముందు చివరి మూడు నిమిషాల్లో బిడ్ వేస్తే, ప్రతిసారీ వేలం ముగింపు సమయం 3 నిమిషాలు పొడిగించబడుతుంది.
6) బిడ్డింగ్ ప్రక్రియ "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ద్వారా వెబ్‌సైట్: https://bankauctions.in లో సర్వీస్ ప్రొవైడర్ M/s 4CLOSURE, 605ఏ, ఆరవ అంతస్తు, మైత్రివనం కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500038. శ్రీ.టి. జయప్రకాశ్ రెడ్డి, మేనేజర్ ఆపరేషన్స్ యొక్క వెబ్‌సైట్: https://bankauctions.in, ఈ-మెయిల్: prakash@bankauctions.in, info@bankauctions.in మొబైల్ నెం. 8142000064/66 మరియు 040-23736405.
7) ఆన్‌లైన్ ఈ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్వ మరియు ఆన్‌లైన్ వేలం అమ్మకానికి సంబంధించిన సాధారణ నిబంధనలు మరియు షరతులతో కూడిన 'ఈ-వేలం టెండర్ పత్రం' https://bankauctions.in లో అందుబాటులో ఉంది.
8) ఈ అమ్మకం పేర్కొన్న సర్టిఫికేట్ డేటార్ ఆస్తికి సంబంధించిన సదరు ఆస్తికి వర్తించే బాధ్యతలు మరియు క్లెయిమ్‌లు ఏవైనా నిర్ధారించబడితే ఆస్తి షెడ్యూల్‌లో పేర్కొన్న విధంగా ఉంటాయి.
9) ఈ ఆస్తిని షెడ్యూల్‌లో పేర్కొన్న లాట్ల వారీగా అమ్మకానికి ఉంచుతారు. అమ్మకం ద్వారా రావలసిన మొత్తం ఆస్తిలో కొంతభాగాన్ని అమ్మడం ద్వారానే సమకూరితే, మిగిలిన ఆస్తికి సంబంధించి అమ్మకం వెంటనే నిలిపివేయబడుతుంది. అలాగే, ఏదైనా ఆస్తి లాట్ అమ్మకం ఖరారు కాకముందే, పైన పేర్కొన్న సర్టిఫికెట్‌లో తెలిపిన మొత్తం, దానిపై చెల్లించాల్సిన వడ్డీ మరియు ఖర్చులు (అమ్మకపు ఖర్చులతో సహా) అమ్మకాన్ని నిర్వహిస్తున్న అధికారికి చెల్లించినా; లేదా ఆ మొత్తం, వడ్డీ మరియు ఖర్చులు తనకు చెల్లించినట్లు సంతృప్తికరమైన రుజువు చూపినా అమ్మకం నిలిపివేయబడుతుంది.
10) ఈ అమ్మకానికి సంబంధించి విధి నిర్వహణలో ఉన్న ఏఅధికారి లేదా ఇతర వ్యక్తి, అమ్మకానికి ఉంచిన ఆస్తిలో ఎటువంటి హక్కును లేదా ఆసక్తిని ప్రత్యక్షంగా గానీ లేదా పరోక్షంగా గానీవేలం పాడటం, పొందడం లేదా పొందేందుకు ప్రయత్నించడం చేయకూడదు. ఈ అమ్మకం ఆదాయపు పన్ను చట్టం, 1961లోని రెండవ షెడ్యూల్, ఆదాయపు పన్ను సర్టిఫికెట్ ప్రొసీడింగ్స్ రూల్స్ 1962, వాటి కింద రూపొందించిన నిబంధనలు మరియు ఈ క్రింది అదనపు షరతులకు లోబడి ఉంటుంది:

i) జతచేయబడిన షెడ్యూల్‌లో పేర్కొన్న వివరాలు నాకు తెలిసినంత వరకు ఇవ్వబడ్డాయి, అయితే ఈ ప్రకటనలో ఏవైనా తప్పులు, పొరపాట్లు లేదా లోపాలు ఉంటే దానికి నేను బాధ్యత వహించను.
ii) ఆస్తిని అమ్మడానికి నిర్ణయించిన రిజర్వు ధర రూ.1,02,07,800/- (రూపాయలు ఒక కోటి రెండు లక్షల ఏడు వేల ఎనిమిది వందల మాత్రమే) కంటే తక్కువకు విక్రయించబడదు.
iii) బిడ్ మొత్తాన్ని పెంచే పెంపుదల విలువ రూ.1,00,000/- (రూపాయలు ఒక లక్ష మాత్రమే) లేదా దాని గుణిజాలలో ఉండాలి.
iv) బిడ్ దరఖాస్తును సమర్పించడానికి మరియు ఈఎండి చెల్లించడానికి చివరి తేదీ: 16.11.2026, సా.4:00 గంటల లోపు.
v) బిడ్డరుదారులు తమకు నచ్చిన ప్రదేశం నుండే ఈ-వేలం ప్రక్రియలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ సదుపాయాన్ని బిడ్డరేస్వయంగా ఏర్పాటు చేసుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్‌డౌన్, విద్యుత్ అంతరాయం మొదలైన వాటికి సంబంధించి డిఆర్‌టి/బ్యాంక్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు.
vi) అత్యధిక బిడ్ వేసిన వ్యక్తిని ఆస్తి కొనుగోలుదారుగా ప్రకటిస్తారు; అయితే, ఆ వ్యక్తి బిడ్ వేయడానికి చట్టపరంగా అర్హత కలిగి ఉండాలి మరియు అతను వేసిన బిడ్ మొత్తం రిజర్వ్ ధర కంటే తక్కువగా ఉండకూడదు. ఆఫర్ చేసిన ధర చాలా తక్కువగా ఉండి, దానిని అంగీకరించడం సముచితం కాదని భావిస్తే, అత్యధిక బిడ్‌ను తిరస్కరించే అధికారం దిగువ సంతకందారు వారికి ఉంటుంది.
vii) ఒకవేళ ఒకటి కంటే ఎక్కువ లాట్‌లు ఉన్నట్లయితే, ప్రతి లాట్‌కు విడివిడిగా రిజర్వు ధర లో 10% ఈఎండి మొత్తాన్ని చెల్లించాలి. ఈ చెల్లింపులను ఆర్టీజిఎస్/ ఎన్ఇఎఫ్టీ/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, ఫోర్ట్ బ్రాంచ్, ముంబయిలోని ఐడిఎఫ్‌సి కోడ్: HDFC000060 ద్వారా **ఖాతా నెం.006001 10000999**కు జమచేయవచ్చు.
viii) ఆసక్తిగల బిడ్డరుదారులు ఆస్తి వివరాలను తెలుసుకోవడానికి మరియు షెడ్యూల్ చేయబడిన ఆస్తిని పరిశీలించడానికి మిస్ అరుణ మన్నాత్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ & బిజినెస్ హెడ్ (సౌత్) ఇంటర్నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం.1, 9వ అంతస్తు, "ప్రశాంత్ రియల్ గోల్డ్ టవర్", డోర్ నెం.39, నార్త్ ఉస్మాన్‌రోడ్, టి.నగర్, చెన్నై-600017; మొబైల్ నెం.8754578850; ఈ-మెయిల్ ఐడి: aruna@iarc.co.in వారిని సంప్రదించవచ్చు.
ix) నిర్దేశిత బిడ్డరుదారులు బ్యాంక్ వద్ద ఉన్న యాజమాన్య పత్రాల కాపీలను పరిశీలించాలని, అలాగే తాజా ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేట్ మరియు ఇతర రెవెన్యూ/ మున్సిపల్ రికార్డులను తనిఖీ చేయాలని సూచించడమైనది. తద్వారా ఆస్తిపై టైటిల్ డీడ్స్ మరియు ఏవైనా రుణభారాలు ఏవేని ఉంటే వాటి గురించి సరైన పరిశీలన జరిపి సంతృప్తి చెందాలి.
x) వేలంలో విజేతగా నిలిచిన బిడ్డరుదారు, ఈఎండి మొత్తాన్ని సర్దుబాటు చేసిన తర్వాత, మిగిలిన తుది బిడ్ మొత్తంలో 25% వాటాను డిపాజిట్‌చేయాలి. దీనితో పాటు పౌండేజ్ ఫీజును కూడా చెల్లించాలి: రూ.1000/- వరకు 2% చొప్పున మరియు రూ.1000/- దాటిన తుది బిడ్ మొత్తంపై 1% చొప్పున ఈ రుసుము ఉంటుంది. ఈ మొత్తాలను పైన పేర్కొన్న 7 వ పేరాలోని వివరాల ప్రకారం, వేలం జరిగిన మరుసటి రోజు మ.3.00 గంటలలోపు సంబంధిత ఖాతాలో జమ చేయాలి. ఒకవేళ మరుసటి రోజు ప్రభుత్వ సెలవు రోజున రెండవ శనివారం లేదా ఆదివారం అయితే, ఆ తర్వాత వచ్చే మొదటి పనిరోజున చెల్లించాలి.
xi) విజేతగా నిలిచిన బిడ్డరుదారు ఆస్తి అమ్మకం జరిగిన తేదీ నుండి 15వ రోజులోపు, అమ్మకం జరిగిన రోజును మినహాయించి అమ్మకం మొత్తంలో మిగిలిన 75% సొమ్మును పైన పేర్కొన్న '7వ' పేరాలో తెలిపిన పద్ధతిలో జమచేయాలి. ఒకవేళ సదరు 15వ రోజు రెండవ శనివారం, ఆదివారం లేదా ఏదైనా ప్రభుత్వ సెలవు రోజు అయితే, ఆ తర్వాతి పనిరోజున ఆ మొత్తాన్ని చెల్లించాలి.
xii) పైనపేర్కొన్న గడువులోగా చెల్లింపు జరగకపోతే, కొత్తగా అమ్మకపుప్రకటనను జారీచేసిన తర్వాత ఆ ఆస్తిని తిరిగిఅమ్మకానికి ఉంచుతారు. అమ్మకానికి అయిన ఖర్చులను మినహాయించిన తర్వాత, మిగిలిన డిపాజిట్ మొత్తాన్ని-దిగువ సంతకందారు తగినదని భావిస్తే-ప్రభుత్వానికి జప్తు చేయవచ్చు. అప్పుడు, ఆస్తిపై లేదా తదుపరి అమ్మకంలో వచ్చే మొత్తంలో ఏ భాగానికైనా సదరు కొనుగోలుదారుకు ఎటువంటి హక్కులు ఉండవు.
xiii) ఆస్తిలో కొంత భాగాన్ని అమ్మడం ద్వారా రావలసిన మొత్తం సమకూరితే, మిగిలిన ఆస్తి అమ్మకం వెంటనే నిలిపివేయబడుతుంది. అలాగే, ఏదైనా ఆస్తి లాట్‌అమ్మకం ఖరారు కాకముందే, పైన పేర్కొన్న సర్టిఫికెట్‌లో తెలిపిన మొత్తం, దానిపై వడ్డీ మరియు ఖర్చులు (అమ్మకపు ఖర్చులతో కలిపి) అమ్మకం జరిపే అధికారికి చెల్లించినా, లేదా ఆ మొత్తం, వడ్డీ మరియు ఖర్చులు దిగువ సంతకందారు చెల్లించినట్లు సంతృప్తికరమైన రుజువు చూపించినా అమ్మకం నిలిపివేయబడుతుంది.
xiv) ఈ ఆస్తి "ఉన్నది ఉన్నట్లుగా, ఎక్కడ ఉన్నదో అక్కడ, ఏ స్థితిలో ఉందో ఆ స్థితిలోనే " అనే ప్రతిపాదికన అమ్మబడుతోంది.

ఆస్తికి సంబంధించిన షెడ్యూలు:

సేల్ డీడ్ నెం.2291/ 2005, తేది.15.09.2005 మరియు రెక్టిఫికేషన్ డీడ్ నెం.1327/ 2006 తేది.08.05.2006 ఆధారంగా శ్రీ.వి.శేషు కుమార్‌కు చెందిన ఆస్తి.

సెయింట్ జాన్స్ రోడ్, సికింద్రాబాద్ పరిధిలోని వార్డు నెం.10, బ్లాక్ నెం.3 ఆవరణ నెం.లు 10-3-190, 10-3-190/1, 10-3-187/5, 10-3-187/4 మరియు 10-3-189 లోని 3,180 చ.గ.లకుగాను 25 చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగం మరియు మెజ్ ఏరియాతో పాటుగా (ఉమ్మడి ఏరియాతో కలిపి) 2837 చ.అ.ల ప్లింత్ ఏరియా విస్తీర్ణంతో అర్చనా ఆర్కేడ్ యొక్క దక్షిణ బ్లాక్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లోని నెం.ఎస్‌జి-2 కలిగిన ఆఫీస్ బ్లాక్ మొత్తం భాగం మరియు దీని సరిహద్దులు:
ఉత్తరం: కారిడార్
దక్షిణం: ఓపెన్ టు స్కై
తూర్పు: ఆఫీస్ బ్లాక్ నెం.ఎస్‌జి-1 & కారిడార్,
పడమర: ఓపెన్ టు స్కై

(తేది.09 సెప్టెంబర్, 2026నహైదరాబాద్‌లోని ఈ ట్రిబ్యునల్ యొక్క సీలు వేసి మరియు నా హస్తాలతో ఇవ్వబడినది).

సీలు

సం/-
(సి.సత్యహరి)
రికవరీ ఆఫీసర్-1
డెట్ రికవరీ ట్రిబ్యునల్-1
హైదరాబాద్

INNOMET ADVANCED MATERIALS LIMITED

CIN: L27101TG2019PLC132262
Regd. Office: B-31, BHEL Ancillary Industrial Estate, Ramachandrapuram, Medak, Hyderabad, Telangana, India, 502032.
Tel No.: +91 40 2302 1726|, +91 7036869896, Fax: +9140 2302 4647. Email ID: cs@innomet.net; Website: www.innomet.net

7వ వార్షిక సర్వసభ్య సమావేశం నోటీసుకు సవరణ

ఇన్నోమెట్ అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ లిమిటెడ్ ("కంపెనీ") సభ్యుల కోసం, మంగళవారం, సెప్టెంబర్ 22, 2026న ఉ.11:30 గంటలకు ఐఎస్టీకి వీడియో కాన్ఫరెన్సింగ్ ("వీసి") లేదా ఇతర ఆడియో-విజువల్ మాధ్యమాల ("ఓఏవిఎం") ద్వారా నిర్వహించబడనున్న 7వ వార్షిక సర్వసభ్య సమావేశంకు సంబంధించి ఆగస్టు 24, 2026న జారీచేసిన నోటీసులో కొన్ని సవరణలు చేయబడ్డాయి. ఈ నేపథ్యంలో, ఆ నోటీసులోని వివరణాత్మక ప్రకటనలో చేసిన సవరణలకు అనుగుణంగా ఈ సవరణ జారీ చేయబడుతోందని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఈ సవరణను, కంపెనీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న తేది.ఆగస్టు 24, 2026 నాటి 7వ వార్షిక సర్వసభ్య సమావేశం నోటీసుతో కలిపి చదవాలి:

అంశం నెం.12 -నాన్-ప్రమోటర్ (వ్యక్తి)కు ప్రాధాన్యత ప్రాతిపదికన ఈక్విటీ షేర్ వారెంట్ల జారీకి సంబంధించిన వివరణాత్మక ప్రకటనలో, 4వ అంశాన్ని ఈ క్రింది విధంగా సవరించి చదవాలి:

4) ఆఫర్ లేదా ఆహ్వానం ఏ ధరకు (ఏదైనా ప్రీమియంతో సహా) ఇవ్వబడుతుందో, ఆ ధరకు గల ఆధారం లేదా సమర్థన:

సెబీ ఐసిడిఆర్ రెగ్యులేషన్స్, 2018లోని రెగ్యులేషన్ 164(1) ప్రకారం, కంపెనీ యొక్క ఈక్విటీ షేర్లు గుర్తింపు పొందిన స్టాక్ ఎక్స్ఛేంజ్ అయిన నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ("ఎన్ఎస్ఇ")లో జాబితా చేయబడ్డాయి మరియు సంబంధిత తేదీ నాటికి 90 ట్రేడింగ్ రోజులు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు జాబితా చేయబడ్డాయి మరియు సెబీ ఐసిడిఆర్ రెగ్యులేషన్స్, 2018లోని చాప్టర్ 5యొక్క రెగ్యులేషన్ 164(5) యొక్క వివరణ ప్రకారంతరచుగా ట్రేడ్ చేయబడతాయి.

తదనుగుణంగా, ప్రతిపాదిత ప్రిఫరెన్షియల్ ఇష్యూ కింద జారీ చేయడానికి మరియు కేటాయించ దానికి ఉద్దేశించిన ఈక్విటీ షేర్‌వారెంట్ల ధరను, సెబీ ఐసిడిఆర్ రెగ్యులేషన్స్, 2018లోని నిబంధన 164(1) ప్రకారం నిర్ణయించడం జరుగుతుంది.

సెబీ ఐసిడిఆర్ రెగ్యులేషన్స్, 2018లోని నిబంధన 164(1)కు సంబంధించిన ఉప-నిబంధన ప్రకారం, జారీచేసే సంస్థ యొక్క ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్‌లో పేర్కొన్న ధర నిర్ణయ పద్ధతి ద్వారా వచ్చే కనీస ధర సెబీ ఐసిడిఆర్ రెగ్యులేషన్స్ ప్రకారం నిర్ణయించబడే కనీస ధర కంటే ఎక్కువగా ఉంటే, ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా కేటాయించబడే ఈక్విటీ షేర్లకు ఆ అధిక ధరనే కనీస ధరగా పరిగణించాలి.

కంపెనీ యొక్క ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ లోని 14వ నిబంధన ప్రకారం, ఒక ప్రత్యేక తీర్మానం ద్వారా ఆమోదం పొందినట్లయితే, ఏ వ్యక్తికైనా అదనపు షేర్లను జారీచేయవచ్చు. ఈ షేర్లను నగదుకు లేదా నగదేతర ప్రతిఫలానికి జారీ చేయవచ్చు; అయితే, కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 62 కింద రూపొందించిన సంబంధిత నిబంధనలలో పేర్కొన్న షరతులకు లోబడి, అటువంటి షేర్ల ధరను ఒక రిజిష్టర్డు వ్యాల్యూయర్ అందించే విలువ నిర్ధారణ నివేదిక ఆధారంగా నిర్ణయించాల్సి ఉంటుంది.

దీని ప్రకారం, సెబీ ఐసిడిఆర్ రెగ్యులేషన్స్,2018లోని నిబంధన 164(1) అనుసారం, ప్రతిపాదిత ప్రిఫరెన్షియల్ ఇష్యూ కోసం నిర్ణయించబడే కనిష్ట ధర, ఈ క్రింది వాటిలో ఏది ఎక్కువైతే అది అవుతుంది:

1) సంబంధిత తేదీకి ముందు గుర్తింపు పొందిన స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో కోట్ చేయబడిన సంబంధిత ఈక్విటీ షేర్ల 90 ట్రేడింగ్ రోజుల వాల్యూమ్ వెయిటెడ్ సగటు ధర; లేదా
2) సంబంధిత తేదీకి ముందు గుర్తింపు పొందిన స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో కోట్ చేయబడిన సంబంధిత ఈక్విటీ షేర్ల 10 ట్రేడింగ్ రోజుల వాల్యూమ్ వెయిటెడ్ సగటు ధర.
3) కంపెనీ యొక్క ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ కింద అందించబడిన రిజిస్టర్డ్ వాల్యూయర్ యొక్క వాల్యుయేషన్ నివేదిక ద్వారా నిర్ణయించబడిన ధర.

2) అంశం నెం.12 యొక్క వివరణాత్మక ప్రకటనలోని పాయింట్ నెం.9కు సవరణ

అంశం నెం.12-ప్రమోటర్ కాని వారికి (వ్యక్తికి) ప్రాధాన్యతా ప్రాతిపదికన ఈక్విటీ షేర్ వారెంట్ల జారీకి సంబంధించిన వివరణాత్మక ప్రకటనలోని పాయింట్ నెం.9 కింద ఉన్న వెల్లడిని ఈ క్రింది విధంగా సవరించి, చదవాలి:

9) ప్రాధాన్యతా జారీకి ముందు మరియు తర్వాత జారీదారు యొక్క వాటాదారుల నమూనా:

కంపెనీ యొక్క జారీకి ముందు మరియు తర్వాత వాటాదారుల నమూనా క్రింద ఇవ్వబడింది

వాటాదారుల కేటగిరి	ప్రీ-ప్రిఫరెన్సియల్ ఇష్యూ షేర్‌హోల్డింగ్		జారీ మరియు కేటాయింపు కోసం ప్రతిపాదించబడిన వారెంట్లు	పోస్ట్-ఇష్యూ	
	* కలిగియున్న వాటాల సంఖ్య	వాటాల శాతం (%)		* కలిగియున్న వాటాల సంఖ్య	వాటాల శాతం (%)
(ఏ) ప్రమోటర్లు / ప్రమోటర్ గ్రూప్ వాటాహోల్డింగ్					
(1) భారతీయులు					
(ఎ) వ్యక్తులు/హిందూ అవిభక్త కుటుంబం	7366664	55.02	**0**	7866664	52.16
ఉప-మొత్తం (ఏ) (1)	7366664	55.02	**0**	7866664	52.16
(2) విదేశీ ప్రమోటర్లు	0	0	**0**	0	0.00
(ఎ) కార్పొరేట్ సంస్థలు	0	0	**0**	0	0.00
ఉప-మొత్తం (ఏ) (2)	0	0	**0**	0	0.00
మొత్తం ప్రమోటర్/ప్రమోటర్ గ్రూప్ వాటాహోల్డింగ్ (A)=(A)(1)+(A)(2)*	7366664	55.02	**0**	**7866664**	52.16
(బి) పబ్లిక్ షేర్‌హోల్డింగ్					
(1) సంస్థలు	0	0	**0**	0	0.00
(ఎ) మ్యూచువల్ ఫండ్స్	0	0	**0**	0	0.00
(బి) ప్రత్యామ్నాయ పెట్టుబడి నిధి	446400	3.33	**0**	446400	2.96
(సి) ఆర్థిక సంస్థలు/బ్యాంకులు	0	0	**0**	0	0.00
(డి) విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదారులు	304800	2.28	**0**	304800	2.02
(ఇ) అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారులు	0	0	**0**	0	0.00
(ఎఫ్) బీమా కంపెనీలు	0	0	**0**	0	0.00
(జి) కేంద్ర ప్రభుత్వం/భారత రాష్ట్రపతి	0	0	**0**	0	0.00
ఉప-మొత్తం (బి) (1)	**751200**	**5.61**	**0**	**751200**	4.98
(2) సంస్థలు కానివి	0				0.00
(ఎ) క్లియరింగ్ సభ్యులు	0	0	**0**	0	0.00
(బి) హెచ్‌యుఎఫ్	371600	2.78	**0**	371600	2.46
(సి) కార్పొరేట్ సంస్థలు	1226000	9.16	**0**	1226000	8.13
(డి) ఎన్‌బిఎఫ్‌సి	0	0.00	**0**	0	0.00
(ఇ) ప్రవాస భారతీయులు	703916	5.26	**0**	703916	4.67
(ఎఫ్) ట్రస్టులు	1,800	0.01	**0**	1800	0.01
(జి) IEPF	0	0	**0**	0	0.00
(హెచ్) సంస్థలు	38,400	0.29	**0**	38400	0.25
(ఐ) వ్యక్తిగత వాటాదారులు					0.00
- రూ.2 లక్షల వరకు నామమాత్రపు వాటా మూలధనం కలిగినవారు	2344958	17.51	0	2344958	15.55
- రూ.2 లక్షల కంటే ఎక్కువ నామమాత్రపు వాటా మూలధనం కలిగినవారు	585600	4.37	1192200	1777800	11.79
ఉప-మొత్తం (బి) (2)	**5272274**	**39.37**	**0**	**6464474**	42.86
మొత్తం పబ్లిక్ షేర్‌హోల్డింగ్ B)= (B) (1) +(B) (2)	**6023474**	**44.98**	**0**	**7215674**	47.84
(సి) జిడిఆర్‌లు మరియు ఏడిఆర్‌ల కోసం కస్టోడియన్లు	**0**	**0**	**0**	**0**	0.00
మొత్తం (A)+(B)+(C)	**13390138**	**100**	1192200	**15082338**	**100.00**

* గమనిక: ప్రిఫరెన్షియల్ ఇష్యూకు ముందు ఉన్న వాటాదారుల నమూనా ప్రయోజనం కోసం, చెలామణిలో ఉన్న 5,00,000 (ఐదు లక్షల) ఈక్విటీ షేర్ వారెంట్లను మినహాయించడం జరిగింది మరియు కంపెనీ యొక్క ప్రస్తుత ఈక్విటీ షేర్లను మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం జరిగింది. ఇష్యూ అనంతర వాటాదారుల నమూనా పూర్తిగా డైల్యూటెడ్ ప్రాతిపదికన ప్రదర్శించబడింది మరియు ఇందులో కంపెనీ యొక్క ఒక ఈక్విటీ షేర్‌గా మార్చగల/వినియోగించుకోగల 5,00,000 (ఐదు లక్షల) బకాయి ఉన్న ఈక్విటీ షేర్ వారెంట్లు, మరియు ప్రిఫరెన్షియల్ ఇష్యూకు అనుగుణంగా జారీ చేయడానికి ప్రతిపాదించబడిన, కంపెనీ యొక్క ఒక ఈక్విటీ షేర్‌గా మార్చగల/వినియోగించుకోగల 11,92,200 (పదకొండు లక్షల తొంభై రెండు వేల రెండు వందల) ఈక్విటీ షేర్ వారెంట్లు ఉన్నాయి.

పైన పేర్కొన్న సవరణలు మినహా, 7వ ఏజిఎం నిర్వహణకు సంబంధించి ఆగస్టు 24, 2026 నాటి నోటీసులోని ఇతర అంశాలన్నీ-తీర్మానాలు మరియు వివరణాత్మక ప్రకటనలోని మిగిలిన విషయాలతో సహా యథాతథంగా ఉంటాయి.
ఏజిఎంలో 12వ అంశాన్ని పరిశీలించేటప్పుడు సభ్యులు పైన పేర్కొన్న సవరణను గమనించవల సిందిగా కోరడమైనది.

ఇన్నోమెట్ అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ లిమిటెడ్ తరపున
సం/-
సరితా దేవి చిలకపాటి
హోల్-టైమ్ డైరెక్టర్ & సిఎఫ్ఓ
DIN : 08432017

ప్రదేశం: హైదరాబాద్
తేది: 17-09-2026

ఖాళీచేయు ప్రకటన

ICICI Bank

బ్రాంచ్ ఆఫీస్: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి, హొసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు-560068

ఖాళీచేయు ప్రకటన ప్రచురణ ప్రకటన

దరఖాస్తుదారు అయిన బైరి దీపక్‌కు దీని ద్వారా తెలియజేయడమేమిటంటే, 'సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002'లోని సెక్షన్ 13(4) ప్రకారం ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ స్వాధీనం చేసుకున్న ఆస్తి (చిరునామా: 26 102 F 10 F No 101, 1వ అంతస్తు, B N No 76, సఫిల్గూడ రైల్వే స్టేషన్ దగ్గర, బలరామ్ నగర్, మల్కాజ్‌గిరి, కె వి రంగారెడ్డి, హైదరాబాద్-500047) లోని కదిలే వస్తువులను, ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి 7 రోజుల వ్యవధిలో ఖాళీ చేసి తొలగించాలి.

ఒకవేళ మీరు ఆ కదిలే వస్తువులను తొలగించడంలో విఫలమైతే, ఆ ఆస్తితో పాటు అందులో ఉన్న కదిలే వస్తువులను కూడా వేలం వేయవలసిన అనివార్య పరిస్థితి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్‌కు ఏర్పడుతుందని, దీనికి సంబంధించిన ఖర్చులు మరియు పరిణామాలకు మీరే బాధ్యులని, దీనికి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ బాధ్యత వహించదని దయచేసి గమనించగలరు.

తేదీ : 18 సెప్టెంబర్, 2026
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

OMKARA
ASSETS RECONSTRUCTION PVT LTD.

ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీసు: కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి.కేల్కర్ మార్గ్, ఆర్.జి.గడ్కరీ చౌక్, దాదర్ (వెస్ట్), ముంబయి-400028.
రిజిష్టర్డు ఆఫీసు చిరునామా: నెం.9, ఎం.పి.నగర్, ఫస్ట్ స్ట్రీట్, కొంగు నగర్ ఎక్స్‌టెన్షన్, తిరుపూర్ - 641607
ఇమెయిల్: vm.divakaran@omkaraarc.com,
అధీకృత అధికారి మొబైల్ నెం: +91 93446 84194 / +91 98840 62068 /+91 99623 33307

(అనుబంధం-IV-A) (నిబంధన 9(1)తో చదవగల రూల్ 8(6)ని చూడండి)
స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ వేలం కొరకు బహిరంగ ప్రకటన

సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్స్ 9(1)తో చదువబడే రూల్ 8(6) నియమంతో చదవగల ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 ("సర్ఫేసి చట్టం") క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల) & తనఖాదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, సెక్యూర్డు క్రెడిటర్‌కు తాకట్టుపెట్టిన/ చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (ఓఏఆర్‌పిఎల్) యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోబడినవి. తదుపరిగా, ఓంకారా అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (OARPL) (ఓంకార పిఎస్ 06/2021-22 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తోంది) తేది.25.06.2021 నాటి అసైన్‌మెంట్ అగ్రిమెంట్ ద్వారా ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ (ఐబిఎల్) (అసైనర్ బ్యాంక్) నుండి అసైనర్ కంపెనీ నుండి అంతర్లీన సెక్యూరిటీతో పాటు కింది ఖాతాల మొత్తం బకాయిలను పొందింది. దీని ప్రకారం, OARPL హక్కులను అసైనర్ బ్యాంక్ స్థానాన్ని స్వీకరించింది మరియు బకాయిలను రికవరీ చేయడానికి అలాగే హామీని అమలు చేయడానికి అధికారం పొందింది. OARPL యొక్క అధీకృత అధికారి, క్రింద పేర్కొన్న సెక్యూర్డు కలిగిన ఆస్తి యొక్క భౌతిక స్వాధీనాన్ని స్వీకరించారు. ఓఏఆర్‌పిఎల్ యొక్క అధీకృత అధికారి ఇందుమూలంగా బకాయిల రికవరీ కొరకు దిగువ పేర్కొన్న సెక్యూర్డు ఆస్తిని అమ్మకానికి ఉద్దేశిస్తున్నారు. దిగువ చూపినట్లుగా సంబంధిత రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీత నుండి సెక్యూర్డు క్రెడిటార్‌గా OARPLకు బకాయిలు సంబంధిత కాలమ్‌లో చూపినట్లుగా **"ఎక్కడ ఎలా ఉన్నది" మరియు "అది అక్కడ అలాగే" మరియు "కోర్స్ లేకుండా"** ప్రాతిపదికన సర్ఫేసి చట్టంలోని సెక్షన్స్ 13(2) మరియు (4) యొక్క నియమాల క్రింద సంక్రమించిన హక్కులు & అధికారాలను వినియోగిస్తూ ఆస్తులు విక్రయించబడుతుంది. రుణగ్రహీత(లు)/హామీదారుల(లు)/తనఖాదారు(లు), సెక్యూరిటీలు, యజమాని, చెల్లించాల్సిన బకాయిలు, సెక్షన్ 13(2) కింద పంపిన డిమాండ్ నోటీసు తేదీ, స్వాధీనతా తేదీ, రిజర్వ్ ధర, బిడ్ పెరుగుదల మొత్తం, ధరావత్తు (ఈఎండి), తనిఖీ తేదీ &సమయం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి:

రుణగ్రహీత & సహ-రుణగ్రహీత పేరు: జె.వి.ఆర్.మూర్తి సీ ఫుడ్స్ (రుణగ్రహీత), శ్రీ జె.వి.ఆర్.మూర్తి (సహ-రుణగ్రహీత) మరియు శ్రీమతి వి.కళ్యాణి (సహ-రుణగ్రహీత)

సెక్యూర్డు అసెట్ యొక్క వివరాలు: ఆస్తి శ్రీ. జె.వెంకట రమణ మూర్తి, తండ్రి శ్రీ.ఎస్.జయ కుమార్‌కు చెందినది, ఎస్ఆర్ఓ నారపల్లి వద్ద సేల్‌డీడ్ పత్రం నెం.1336/2012, తేది.19.03.2012 ప్రకారం: పర్వతాపూర్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఘట్కేసర్ మండలం గతంలో రంగారెడ్డి జిల్లా, ప్రస్తుతం పర్వతాపూర్ గ్రామం, మేడిపల్లి మండలం, పీర్జాదిగూడ మున్సిపాలిటీ, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని 207 చ.గ.లు లేదా 173.05 చ.మీ.ల విస్తీర్ణపు ఏరియాతో సర్వే నెం.29/ఏ లోని ప్లాట్ నెం.6 పార్ట్ లోని దాదాపు 2100 చ.అ.ల గ్రౌండ్ మరియు మొదటి బిల్డింగ్ మరియు స్థలం మొత్తం భాగం. **దీని సరిహద్దులు:** ఉత్తరాన: ప్లాట్ నెం.6 పార్ట్, దక్షిణాన: ప్లాట్ నెం.7, తూర్పు: 20 అ.ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.1 పార్ట్.

ఆస్తి యొక్క యజమాని: **శ్రీ జె. వెంకట రమణ మూర్తి**

13(2) నోటీసు తేది: 22.11.2021
భౌతిక స్వాధీనతా తేది: 10.07.2024
15.09.2026 నాటికి బాకీపడిన మొత్తం: రూ.1,36,79,345/- (రూపాయలు ఒక కోటి ముప్పై ఆరు లక్షల డెబ్బై తొమ్మిది వేల మూడు వందల నలభై ఐదు మాత్రమే)

రిజర్వు ధర: రూ.95,00,000/- (రూపాయల తొంభై ఐదు లక్షలు)
ఈఎండి-రిజర్వు ధరలో 10%: రూ.9,50,000/- (రూపాయల తొమ్మిది లక్షల యాభై వేలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం: రూ.50,000/- (రూపాయల యాభై వేలు మాత్రమే)
తనిఖీచేయు తేది& సమయం: అధీకృత అధికారి మరియు మొబైల్ నంబర్లతో ముందస్తు అపాయింట్‌మెంట్ ద్వారా ఇవి శీర్షికలో పేర్కొనబడ్డాయి.

ఖాతా వివరాలు: **ఖాతా నెంబరు:** 344905001084, **లబ్ధిదారుడి పేరు: ఓంకార పిఎస్ 06/2021-22 ట్రస్ట్, బ్యాంక్ పేరు: ఐసిఐసిఐ బ్యాంక్, బ్రాంచ్: బాంద్రా (ఈ)ముంబయి, ఐఎఫ్ఎస్‌సి కోడ్:** ICIC0003449

ఇ-వేలం తేదీ & సమయం: 07 అక్టోబర్, 2026 (బుధవారం) ఉ:11.00 గంటల నుండి మ:12.00 గంటల వరకు
బిడ్ లెటర్ ఆఫ్ పార్టిసిపేషన్ / కెవైసి డాక్యుమెంట్ / ఈఎండి రుజువు సమర్పించడానికి చివరి తేదీ మరియు సమయం: 05 అక్టోబర్, 2026 (సోమవారం) సా.4.00 గంటల ముందు

వేలం నిబంధనలు & షరతులు: అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి సెక్యూర్డ్ క్రెడిటర్ (ఓఏఆర్‌పిఎల్) వెబ్‌సైట్ అనగా http://omkaraarc.com/auction.php లేదా సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ అనగా https://www.bankeauctions.com లో అందించిన లింక్‌ను చూడండి

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద అమ్మకం కొరకు చట్టబద్ధమైన ప్రకటన

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, 2002లోని 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద మరియు సెక్యూరిటైజేషన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 యొక్క నియమాలను అనుసరించి పై పేర్కొన్న రుణ ఖాతాకు సంబంధించి రుణగ్రహీత(ల)కు 15 (పదిహేను) రోజుల ఈ నోటీసు కూడా తప్పనిసరి నోటీసుగా ఉంటుంది. 16.09.2026 నుండి తదుపరి వడ్డీ మరియు ఖర్చులు& వ్యయాలతోసహా పై పేర్కొన్న బాకీపడిన బకాయిలను చెల్లించుటచే వారి కోరితే ఆస్తుల విమోచనానికి సలహాతో పైన సూచించిన తేది మరియు సమయానికి వేలం/ అమ్మకం ద్వారా అమ్మకం నిర్వహించుటకు గురించిన సమాచారం ఇవ్వబడుతున్నది. చెల్లింపులు చేయుటలో డిఫాల్ట్ చెందిన విషయంలో, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(5) క్రింద నిర్దేశించిన ఏదేని విధానాల ద్వారా అధీకృత అధికారి/ సెక్యూర్డు క్రెడిటర్ విచక్షణ మేరకు ఆస్తి విక్రయించబడును.

వి ఎం దివాకరన్,
అధీకృత అధికారి, మొబైల్ నెం.9962333307
ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
(ఓంకార పిఎస్ 06/2021-22 ట్రస్ట్ యొక్క ట్రస్టీ హోదాలో వ్యవహరిస్తూ)

తేది: 18-09-2026
ప్రదేశం: చెన్నై